# మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా మహ్మద్ ఫాజిల్ నియామకం

మెదక్ (ప్రజాజ్యోతి)



బీఆర్ఎస్ పార్టీ నుంచి కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన మహ్మద్ ఫాజిల్‌ను మెదక్ టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మహ్మద్ ఫాజిల్‌కు పార్టీ కండువా కప్పి అభినందించారు. మిగతా 2 లో




శుక్రవారం 21 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:10

# ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



మెదక్ (ప్రజా జ్యోతి)

శంకరంపేట్ మండల పరిధిలోని మక్తా లక్ష్మాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు-+ూ)నిధులు రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు.

మిగతా 2 లో



# శంకరంపేట్‌లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

## వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



మెదక్ (ప్రజా జ్యోతి)

శంకరంపేట్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు హాజరై, రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ...**

భారతదేశాన్ని ఆధునిక యుగం వైపు నడిపించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. నేడు దేశంలో యువత అనుభవిస్తున్న టెలికాం, కంప్యూటర్, ఐటీ విప్లవానికి నాంది పలికిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతను దేశ రాజకీయాల్లో భాగస్వాములను చేసిన మహోన్నత నాయకుడని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,స్థానిక ప్రజాప్రతినిధులు,మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ (చీూఖ×) బాధ్యులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.నా

# మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా మహ్మద్ ఫాజిల్ నియామకం

మొదటిపేజీ తరువాయి



అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.అంజనేయులు గౌడ్ తన చేతుల మీదుగా మహ్మద్ ఫాజిల్‌కు మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్ష పదవికి సంబంధించిన నియామక పత్రాన్ని అందజేశారు.తెలంగాణ ఉద్యమ కాలం నుంచే మహ్మద్ ఫాజిల్ రాజకీయ రంగంతో అనుబంధం కలిగి ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన సమయంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి మహ్మద్ ఫాజిల్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన సేవలు, పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా మహ్మద్ ఫాజిల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మెదక్, మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎం.హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.అంజనేయులు గౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మెదక్ టౌన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మహ్మద్ ఫాజిల్ తెలిపారు. అదే విధంగా మైనారిటీ ప్రజల సమస్యలను ప్రభుత్వం, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మహ్మద్ ఫాజిల్ స్పష్టం చేశారు.

# ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు

మొదటిపేజీ తరువాయి



అనంతరం పాఠశాలకి వెళ్లి విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల ప్రాంగణం లో మొక్కలను నాటడం జరిగింది

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ:..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల రక్షణ, పాఠశాల ఆస్తుల పరిరక్షణకు ప్రహరీ గోడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.
నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

**నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.**

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ సవిత, మరియు మండలానికి సంబంధించిన సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నా



# గాయపడిన జర్నలిస్టుకు ఆర్థికసాయం

## - రూ.5 వేల సాయం అందించిన కంతారెడ్డి తిరుపతిరెడ్డి.

మెదక్ (ప్రజా జ్యోతి)

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్టు కుస్తీ నారాయణకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థికసాయం అందించారు. దామరచెరువు గ్రామానికి చెందిన నారాయణ ఓ పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు విరగడంతో చికిత్స పొందుతున్నారు. నారాయణ ఆరోగ్య పరిస్థితిని జర్నలిస్టుల ద్వారా తెలుసుకున్న కంతారెడ్డి తిరుపతిరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.జీ. శ్రీనివాస శర్మ, జిల్లా కోశాధికారి ఊడెం దేవరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి రమేష్‌గౌడ్, రామాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రెస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి పటేరి రాము, బీఆర్ఎస్ నాయకులు భానుచందర్, సల్మాన్,తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా మహిళా మోర్చాను ప్రకటించిన బిజెపి

మెదక్ ( ప్రజాజ్యోతి)

మెదక్ పట్టణంలో గల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఈరోజు మహిళా మోర్చా నూతన కమిటీని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దిస్ మల్లేష్ గౌడ్ గారు మరియు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లికా ఆధ్వర్యంలో నూతనగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో రామయంపేట్ పట్టణానికి చెందిన మేకల లావణ్యను జిల్లా మహిళా మోర్ఛ ప్రధాన కార్యదర్శిగా మరియు జిల్లా కార్యదర్శిగా ఎరుపుల మమతను నియమించడం జరిగింది. వీరిద్దరూ పార్టీ క్రియాశీలకంగా మరియు పార్టీ ఎదుగుదలకు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని అన్నారు తమను నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లికా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులకు తేనెటీగ బాక్సులు పంపిణీ

మెదక్ (ప్రజాజ్యోతి )



హవేలీ ఘనాపూర్ మండల్ బొగడ భూపతిపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దొమ్మట జైపాల్ రెడ్డి గారి పొలంలో ఈరోజు తేనెటీగల పెంపకం కార్యక్రమం సర్పంచ్ గుడాల పోశెట్టి గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్ గారు, వ్యవసాయ శాఖ ఐజూ గారు, ాజూ గారు హాజరై రైతులకు తేనెటీగల పెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.తేనెటీగల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు, పంటల పరాగసంపర్కం పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని అధికారులు తెలిపారు. 104 తేనెటీగ బాక్సులను ఈరోజు రైతులకు ఇవ్వడం కూడా జరిగింది. తేనెటీగ బాక్సులను పంట పొలాలలో ఉంచడం చేత స్వచ్ఛమైన తేనెను సేకరించి మకరందము కూడా బిజినెస్ చేయొచ్చని మరియు క్రీమ్ కీటకాలను కూడా తేనెటీగలు చంపుతాయని పంట నష్టం జరగకుండా రైతులకు ఉపయోగపడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



# పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా లింగంపేట్ నరేందర్ గౌడ్ ఎంపిక

మెదక్ (ప్రజాజ్యోతి )





పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎన్నుకోవడం జరిగింది.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు మండల పార్టీ అధ్యక్షుడిగా లింగంపేట్ నరేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా కన్నెగంటి వెంకటేష్ కృష్ణ (లక్ష్మీ నగర్) హిరాలాల్ రవి (పోచంపల్లి) రాజశేఖర్ (ఆరేపల్లి) లను ఎంపిక చేశారు ట్రెజరర్ గా కొని గంటి రాజేందర్ (కుర్తివాడ) నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా నీరుడి రమణ (చికోడ్) బేగరి బాబు సాలె హనుమంతు (కొడపాక) భూమన్న గారి రవీందర్ (సీతానగర్) ముచ్చబాగయ్య (అర్కెల) పుట్టల దుర్గయ్య గాజుల (గూడెం) ఎన్నుకొన్నారు. కార్యదర్శులుగా చాకలి నర్సింలు , కుర్మ నాగరాజు (ముద్దాపురం) లక్ష్మాపురం మల్లేశం పోచయ్య (దౌలాపూర్) కట్ట సుధాకర్ (రామతీర్థం) తిప్పాపురం రమేష్ గౌడ్ (కొత్తపల్లి) తలారి యాదగిరి బొల్లి కిరణ్. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మండలాల్లోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

## -సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## -నగేష్ కుమార్ షెట్కర్



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 20:




కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యమని నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ అన్నారు.గురువారం నారాయణఖేడ్‌లోని మా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామం, వార్డు, బూత్‌లో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, పీసీసీ పరిశీలకులు డాక్టర్ రియాజ్, దిద్దుల శ్రీనుబాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# MCH ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆకస్మిక తనిఖీ

**మెదక్ (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఈరోజు వీజిఎ ఆసుపత్రిలో ఆకస్మికంగా పర్యటించి అక్కడి వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మెదక్ మెడికల్ కాలేజీని సందర్శించి





కాలేజీలోని ఏర్పాట్లు, పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌తో మాట్లాడి కాలేజీకి సంబంధించిన వివిధ సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.కాలేజీ, ఆసుపత్రికి సంబంధించిన సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు.



### మెడికల్ కాలేజీ సమస్యలపై ప్రిన్సిపాల్‌తో ఎమ్మెల్యే రోహిత్ చర్చ

మెదక్: మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ వీజిఎ ఆసుపత్రి, మెడికల్ కాలేజీలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా వీజిఎ ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడి వైద్య సేవలు, రోగులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు.తదుపరి మెడికల్ కాలేజీకి వెళ్లిన ఎమ్మెల్యే కాలేజీ పరిసరాలను పరిశీలించి, ప్రిన్సిపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలేజీలో నెలకొన్న వివిధ సమస్యలు, అవసరాలపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కాలేజీ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.వీజిఎ, మెడికల్ కాలేజీలో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన  సమస్యల పరిష్కారానికి హామీమెదక్: మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఈరోజు వీజిఎ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, మౌలిక సదుపాయాల పరిస్థితిపై వివరాలు సేకరించారు.అనంతరం మెడికల్ కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. కాలేజీ ప్రిన్సిపాల్‌తో మాట్లాడి విద్యార్థులు, కళాశాల నిర్వహణకు సంబంధించిన వివిధ సమస్యలు మరియు అవసరాలను తెలుసుకున్నారు.తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు.

### వైద్య రంగంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి  వీజిఎ, మెడికల్ కాలేజీ పరిశీలన

మెదక్ నియోజకవర్గంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ వీజిఎ ఆసుపత్రి, మెడికల్ కాలేజీలో పర్యటించారు. ఆకస్మికంగా వీజిఎ ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే అక్కడి వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.తదుపరి మెడికల్ కాలేజీకి వెళ్లి కాలేజీ నిర్వహణ, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో సమావేశమై కాలేజీకి సంబంధించిన వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలేజీ, ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై మంత్రి గారితో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ఎంఈఓ ప్రత్యేక దృష్టి

**రాయికోడ్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

మండలంలోని కుస్నూర్,మాటూర్,ఖంజామలపూర్ పాఠశాలలను మండల విద్యాధికారి జి. నర్సిములు సందర్శించి విద్యా బోధన,విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు.పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ,వారి చదువు, అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం,అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన అందిస్తున్నారా అనే అంశంపై ఉపాధ్యాయులతో చర్చించారు.విద్యార్థుల్లో చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓ సూచించారు.ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల అభ్యసన ఫలితాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎంఈఓ నర్సిములు సూచించారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రాజు పాల్గొన్నారు.





# కేవైసీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి- సీ.ఐ వెంకటరెడ్డి

**కల్హేర్ ఆగస్టు 20: ప్రజా జ్యోతి**

"మీ కే. వై. సీ ని అప్‌డేట్ చేయండి, లేకపోతే మీ బ్యాంకు ఖాతా బ్లాక్ చేయబడుతుంది" అంటూ వచ్చే సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంగ్టి సీఐ వెంకటరెడ్డి సూచించారు.సైబర్ మోసగాళ్లు నకిలీ అత్యవసర పరిస్థితులను సృష్టించి, ప్రజలను భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అలాంటి సందేశాల్లో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.ప్రజలు మూడు ముఖ్యమైన నియమాలను పాటించాలని సూచించారు. ఆగండి: తొందరపడి ఎలాంటి చర్య తీసుకోవద్దు. ఆలోచించండి:  కే. వై. సీ.అప్‌డేట్ పేరుతో వచ్చే లింకులను నమ్మవద్దు. చర్య తీసుకోండి: అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకుండా, నేరుగా సంబంధిత బ్యాంకు లేదా ఎన.బి.ఎఫ.సీ ని సంప్రదించాలి.అలాగే ఓటీపీ , పిన్ , పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సీఐ సూచించారు."తెలియని లింక్ అంటే తెలియని ప్రమాదం. అప్రమత్తంగా ఉండండి.. సైబర్ మోసాలకు దూరంగా ఉండండి" అని వెంకటరెడ్డి ప్రజలకు సూచించారు.



# దాది ప్రకాశమణి స్మృతి దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 20:**

లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్, బ్రహ్మకుమారి సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో దాది ప్రకాశమణి జీ 19వ స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 22 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ అక్క మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు, సభ్యులు, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి - అంబదాస్ రాజేశ్వర్



చేగుంట (గాంధీ చౌక్) నుండి మెదక్ వెళ్ళు రోడ్డు నకు గల రైల్వే ఓవర్ బ్రిడ్జి (=ాదీ) నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమగుననీ,ఈ కారణంగా చేగుంట నుండి మెదక్ (ాజ చీూ.228ు) వద్ద రహదారి రాకపోకలను నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుంది. కావున వాహనదారులు ఈ దిగువ చూపబడిన ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించనైనది.

**1. ద్వి మరియు త్రి చక్ర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము :**

ాజ గేటు వద్ద ఉన్న జజ రోడ్ నుండి పాత నేషనల్ హైవే చేగుంట పట్టణ సరిహద్దు అనగా ప్రస్థుత =ఖదీ నుండి బస్సు స్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్ళవలెను. 2. కార్లు, బస్సులు, డి.సి. యం. వ్యాన్లు మరియు ఇతర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము : నార్సింగి నుండి శంకరంపేట (ఆర్) (వయ మిర్జాపల్లి) డబుల్ రోడ్డు మార్గము ద్వారా వెళ్ళుటకు గాను సూచించనైనది.

**3. ట్రాక్కులు మరియు భారీ వాహనములు వినియోగించుకోవలసిన మార్గము :**

రామాయంపేట నుండి లేదా నర్సాపూర్ మార్గము నుండి వెళ్ళవలెను.
4. కార్లు, బస్సులు మరియు డి.సి.యం. వ్యాన్లు ఇతర వాహనములు ఇతర మార్గాలను గలను ద్వారా కూడా

**వినియోగించుకోగలరు :**

ఖ) మాసాయిపేట నుండి మెదక్ ప్రయాణించే వాహనములు శంకరంపేట(ఆర్) వయా ధర్పల్లి రోడ్ నుండి వెళ్ళుటకు సూచించనయినది.
ఎ) తూప్రాన్ నుండి మెదక్ ప్రయాణించే వాహనములు వెల్దుర్తి – ఉప్పులింగాపూర్ – గవ్వలపల్లి ద్వారా వెళ్ళుటకు సూచించనయినది.
కావున జిల్లా ప్రజలు ఇట్టి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోగలరు. పోలీసుల సూచనలను పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీ కరణను నిలిపివేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్

## - విద్యార్థి వ్యతిరేక 'శక్తి' పాలసీని వెంటనే రద్దు చేయాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ రాజేష్

**జహీరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

రాష్ట్రంలో సాంకేతిక విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేసే విధంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రయత్నాలను తక్షణమే విరమించు కోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాల బంద్ నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం సాంకేతిక విద్యా రంగంలో తీసుకొస్తున్న విధానాలు విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 'శక్తి' (ానూఖుఎ×) పాలసీ ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే ప్రమాదం ఉందని, దీని వల్ల





గ్రామీణ ప్రాంతాల పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన డిమాండ్లు. ప్రైవేటీ కరణను ఉపసంహ రించాలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసే లేదా పి పి మోడల్‌లోకి మార్చే ప్రతిపాదనలను వెంటనే విరమించు కోవాలి.. 'శక్తి' పాలసీని రద్దు చేయాలి. విద్యార్థుల హక్కులకు, ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే 'శక్తి' పాలసీని తక్షణమే రద్దు చేయాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, ల్యాబ్ అసిస్టెంట్ తదితర పోస్టులను రెగ్యులర్ పద్ధతిలో వెంటనే భర్తీ చేయాలి.. మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఆధునిక ల్యాబ్ పరికరాలు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, హాస్టల్ తదితర మౌలిక వసతులను మెరుగు పరచాలి. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి. నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలి. ఉద్యమ హెచ్చరిక ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహ రిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని అన్నారు హెచ్చరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల పరిరక్షణ కోసం రంజోల్ లోని విద్యార్థులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సందీప్ నాయకులు సాయి గౌడ్ ,హరీష్, వివేక్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 20:**

దేశాభివృద్ధి, ఆధునికీకరణకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పీసీసీ పరిశీలకులు రియాజ్, దుద్దిళ్ల శ్రీనుబాబు, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో ఆయన



కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రకు వెళ్తున్న జహంగీర్ ను శుభాకాంక్షలు

## - తెలిపిన టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

మున్సిపల్ కౌన్సిలర్ జాహంగీర్ పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లనున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి తో కలిసి తన్వీర్ ఘనంగా సన్మానించి, ఉమ్రా యాత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడు తూ, పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతం గా పూర్తి చేసి, దేశం కోసం, రాష్ట్రం కోసం, జహీరాబాద్ ప్రజల కోసం మరియు సమస్త ప్రజల శాంతి, సుఖ సంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఆకాంక్షించారు. అల్లాహ్ వారి ఉమ్రా యాత్రను స్వీకరించి, సంపూర్ణ ఆరోగ్యం, ఆయురా రోగ్యాలు, శాంతి మరియు సంతోషాలను ప్రసాదించా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మత పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆదర్శ్ నగర్ లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**జహీరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్.1 ఆదర్శ్ నగర్ లో మౌలిక వసుతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. కాలనీ ప్రజల చిరకాల అవసరాన్ని దృష్టిలో ఉంచు కొని చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ గురువారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా కొబ్బరికాయ కొట్టి, సిమెంటు కాంక్రీట్ పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడు తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రారంభించిన పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమా నికి నియోజకవర్గ సీనియర్ నాయకులు డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డి హాజరై రోడ్డు పనుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత జహీరాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. రోడ్లతోపాటు డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీరు తదితర ప్రజల నుంచి వచ్చే సమస్యలను గుర్తించి వాటి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన జరగడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో రహదారి సమస్యకు పరిష్కారం చూపుతున్న మున్సిపల్ లిచైర్మన్ మహమ్మద్ యూనుస్ కు, కార్యక్రమానికి హాజరైన సీనియర్ నాయకులు డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డికి, వార్డు కౌన్సిలర్ రంగ అరుణ్ కుమార్ మరియు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు




డిఈ మహేష్, ఏఈ వెంకటేష్, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, సి డి సి చైర్మన్ ముబీన్, వార్డు కౌన్సిలర్ రంగా అరుణ్ కుమార్, కౌన్సిలర్లు జహంగీర్, శ్రీధర్ రెడ్డి, అక్రమ్, నిజముద్దీన్, అతిక్ హక్కని, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి.. పేరు గొప్పే.. వైద్యం ఎక్కడ?

- సర్ది, తలనొప్పికే పరిమితమైన వైద్యం ?
- డాక్టర్లు లేక రోగుల అవస్థలు!
- డిప్యూటేషన్‌లతో ఖాళీ అవుతున్న ఆస్పత్రి
- ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్న పేదలు

**జహీరాబాద్,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ పట్టణానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన ఏరియా ఆస్పత్రి పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందా ? పేరు మాత్రం ఏరియా ఆస్పత్రి.. కానీ సరైన వైద్యులు లేక ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొందన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. ఆస్పత్రికి నమ్మకంతో వచ్చే పేద రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడం తో తీవ్ర నిరాశ ఎదురవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు లేక పోవడం.. ఉన్న కొందరు డిప్యూటేషన్ పై వెళ్లడం.. అవసరమైన మందులు, వైద్య సేవల కోసం బయటకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు.

### పేరు పెద్దది.. సేవలు మాత్రం చిన్నవేనా ?

ఒకప్పుడు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి వైద్య సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు అందుకున్న ఆస్పత్రిగా పేరు తెచ్చుకుంది. అదే ఆస్పత్రి నేడు సరైన వైద్యులు లేక వెలవెల బోతుండటం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. “ఆస్పత్రికి పోదామంటే భయం..వెళ్తే డాక్టర్ ఉంటారో లేదో తెలియదు. మందులు ఉంటాయో లేదో తెలియదు“ అంటూ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
చికిత్స కోసం చివరకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి రావడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యం పొందాల్సిన ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులగుమ్మం తొక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. ప్రజల ప్రశ్న ఒక్కటే.. డాక్టర్లు ఎక్కడ ? జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, డిప్యూటేషన్‌పై ఉన్న వైద్యులను తిరిగి అందు బాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి అంటే పేదల ప్రాణాలకు భరోసా కావాలి.. ప్రైవేట్ ఆస్పత్రు లకు పంపించే కేంద్రంగా మార కూడదు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం, వైద్యశాఖ ఉన్నతాధి కారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి తక్షణ చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ ప్రజలు కోరుతున్నారు.




# చెత్త సంచులు కాదు..

## చిన్నారుల చేతుల్లో పుస్తకాలు ఉండాలి

### - రాయికోడ్‌లో ఎంఈఓ నర్సిములు ప్రత్యేక పర్యటన





**రాయికోడ్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

చదువుకోవాల్సిన వయసులో చిన్నారులు పాఠశాలలకు వెళ్లకుండా రోడ్లపై చెత్త సంచులతో తిరుగుతూ ప్లాస్టిక్,ఇతర వ్యర్థాలను సేకరిస్తున్న ఘటనపై విద్యాశాఖ స్పందించింది. ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి జి. నర్సిములు పలు కాలనీల్లో ప్రత్యేకంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.

### తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ

పర్యటనలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులను ఎంఈఓ నర్సిములు కలిసి మాట్లాడారు. పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా వెళు _న్నారా? చదువులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? పాఠశాలకు దూరంగా ఉండటానికి కారణాలేమిటి? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

### బడి మానేయడానికి కారణాలపై ఆరా

చిన్నారులు మధ్యలోనే చదువు మానేయడానికి గల కారణాలను గుర్తించేందుకు ఎంఈఓ ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,తల్లిదండ్రుల అవగాహన,ఇతర కారణాలపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.

### పిల్లలను పనులకు పంపొద్దు

చదువుకునే వయసులో పిల్లలను పనులకు పంపకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు ఎంఈఓ సూచించారు. విద్య ద్వారానే పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని,తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తించాలని కోరారు.

### విద్యాశాఖ నుంచి సహకారం

పిల్లలు పాఠశాలకు హాజరుకాకపోవడానికి గల కారణాలను పరిశీలించి,అవసరమైన సహకారం అందించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని ఎంఈఓ భరోసా ఇచ్చారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు తీసుకురావడంపై దృష్టి సారిస్తామని తెలిపారు.

### పుస్తకాలు పట్టే చేతుల్లో చెత్త సంచులు వద్దు

“చిన్నారుల చేతుల్లో చెత్త సంచులు కాకుండా పుస్తకాలు ఉండాలి. ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు, అధికారులు,ప్రజలు కలిసి కృషి చేయాలి” అని ఎంఈఓ కోరారు.

### ప్రజల సహకారం అవసరం

చిన్నారులు పాఠశాలలకు దూరంగా ఉంటున్న విషయం గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఉచిత మెగా డెమో, స్క్రీనింగ్ టెస్ట్‌కు భారీ స్పందన







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 20:**

పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నారాయణఖేడ్ నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా డెమో, స్క్రీనింగ్ టెస్ట్‌కు భారీ స్పందన లభించిందని అకాడమీ డైరెక్టర్, మోటివేషన్ స్పీకర్ బొంపల్లి ప్రకాష్ అన్నారు. గురువారం నారాయణఖేడ్‌లో ఉచిత మెగా డెమో, స్క్రీనింగ్ టెస్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఉచిత మెగా డెమో, స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతలో ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ అందించేందుకు అకాడమీ కృషి చేస్తుందన్నారు. పోలీస్ ఉద్యోగాల సాధనకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు తదుపరి శిక్షణకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన నాయకుడికే డీసీసీ అధ్యక్ష పదవి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 20:**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలోని మా ఫంక్షన్ హాల్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, రియాజ్ ముఖ్య అతిథులుగా









హాజరయ్యారు.నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పరిశీలకులు సమావేశమై డీసీసీ అధ్యక్ష పదవికి సంబంధించి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండే సమర్థవంతమైన నాయకుడిని డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని కోరారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకత్వానికి అవకాశం కల్పిస్తే జిల్లాలో కాంగ్రెస్ మరింత బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు.సేకరించిన అభిప్రాయాలు, సూచనలతో కూడిన నివేదికను పార్టీ అధిష్టానానికి అందజేస్తామని పరిశీలకులు తెలిపారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల స్థాయి అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# కల్హేర్‌పిట్లం రహదారి అధ్వానం..అధికారులకు కనువిప్పు ఎప్పుడు?

## - గుంతలమయమైన రహదారితో ప్రయాణికుల అవస్థలు

## - అత్యవసర వేళల్లో ప్రాణాలకే ముప్పు  మరమ్మతుల కోసం ప్రజల ఎదురుచూపులు



**కల్హేర్:20.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రం నుంచి కామారెడ్డి జిల్లా పిట్లం వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. రహదారి పొడవునా ఏర్పడిన భారీ గుంతలు, పలుచోట్ల దెబ్బతిన్న రోడ్డు కారణంగా వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి అవి కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ఈ రహదారి కల్హేర్‌తో పాటు మార్డి, ఫాతేపూర్, బీబీపేట్, సిర్గాపూర్, నల్లవాగు, సుల్తానాబాద్, కడపల్, ఖానాపూర్, కృష్ణాపూర్ తదితర గ్రామాల ప్రజలకు నిత్య రాకపోకలకు అత్యంత కీలకమైన మార్గంగా ఉంది. పిట్లం ప్రాంత ప్రజలు కూడా వివిధ అవసరాల కోసం ఈ రహదారిపై నిత్యం ప్రయాణిస్తుంటారు.





**అత్యవసర సమయంలో మరింత ఇబ్బందులు**

అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లాల్సిన వారు, గుండె సంబంధిత అత్యవసర కేసులు, పాముకాటు బాధితులు, పురుగుమందు సేవించిన వారు, ప్రసవ వేదనలో ఉన్న గర్భిణులు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఈ రహదారి దుస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గుంతల కారణంగా అంబులెన్సులు సైతం నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో విలువైన సమయం వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఈ మార్గంలోనే అత్యవసర సమయంలో వాహనాల్లోనే ప్రసవాలు జరిగిన ఘటనలు ఉన్నాయని, ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవించిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకముందే అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

**అధికారులే ఒక్కసారి ప్రయాణిస్తే పరిస్థితి తెలుస్తుంది! "ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బ**

# ఆక్రమణల చెరలో కన్నాన్‌పల్లి పెద్ద చెరువు?

## - ఎఫ్‌టీఎల్‌లో 30 ఎకరాల చేపల చెరువులు?
## - చెరువును కాపాడాలంటూ యువకుల వినతుల పర్వం..
## - సానుకూలంగా స్పందించిన కలెక్టర్





**అందోల్, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**

కన్నాన్‌పల్లి పెద్ద చెరువును ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ గ్రామ యువకులు అధికారులను ఆశ్రయిస్తున్నారు. తమ గ్రామ వ్యవసాయానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో సుమారు 30 ఎకరాల్లో చేపల చెరువులను ఏర్పాటు చేస్తున్నారని, వాటిలోకి నీటిని నింపేందుకు పెద్ద చెరువు నుంచే భారీ కెనాల్ తవ్వి అక్రమంగా నీటిని వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం వాల్టా చట్ట నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ సమగ్ర విచారణకు డిమాండ్ చేస్తున్నారు.

### 30 ఎకరాల చేపల చెరువులతో ముప్పు?

పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో చేపల చెరువులు నిర్మించడం వల్ల ప్రధాన చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల చెరువు కింద సాగు చేసే రైతులకు భవిష్యత్‌లో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెబుతున్నారు.

### నాలుగు గ్రామాలకు కీలక నీటి వనరు

కన్నాన్‌పల్లి, శేరిమల్లారెడ్డిపల్లి, గడిపెద్దాపూర్, రాంసాన్‌పల్లి గ్రామాల వ్యవసాయానికి పెద్ద చెరువు ప్రధాన ఆధారంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. చెరువు సామర్థ్యం తగ్గితే ఈ గ్రామాల రైతులపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల చెరువు పరిరక్షణకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఎఫ్‌టీఎల్‌పై పూర్తిస్థాయి సర్వే

చెరువు అసలు ఎఫ్‌టీఎల్ పరిధిని అధికారికంగా నిర్ధారించి బౌండరీలు ఏర్పాటు చేయాలని యువకులు డిమాండ్ చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి చెరువు హద్దులు, శిఖం, ఎఫ్‌టీఎల్‌ను స్పష్టంగా గుర్తించాలని కోరారు.

### వరుసగా అధికారులకు వినతులు

చెరువు పరిరక్షణ కోసం యువకులు వరుసగా అధికారులను కలుస్తున్నారు. బుధవారం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయగా.. గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు ఇరిగేషన్ డీఈఈ జగన్నాథం ను కలిసి సమస్యను వివరిస్తూ చెరువును ఆక్రమణల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

### కలెక్టర్ సానుకూల స్పందన

యువకుల ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. చెరువుకు సంబంధించిన పూర్తి సమాచారం, రికార్డులు తన టేబుల్‌పై ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు.

### త్వరలో క్షేత్రస్థాయి పరిశీలన

సమస్యను స్వయంగా పరిశీలించేందుకు త్వరలో క్షేత్రస్థాయికి వస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు యువకులు వెల్లడించారు. దీంతో పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి, చేపల చెరువులు, కెనాల్ నిర్మాణంపై అధికారుల పరిశీలనపై ఆసక్తి నెలకొంది. పెద్ద చెరువును పరిరక్షించి నాలుగు గ్రామాల రైతుల వ్యవసాయానికి భరోసా కల్పించాలని గ్రామ యువకులు కోరారు. సంయుక్త సర్వే నిర్వహించి ఎఫ్‌టీఎల్ హద్దులను శాశ్వతంగా గుర్తించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు, నీటి తరలింపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ యువకులు లక్ష్మయ్య, రాములు, బాల్ రాజ్, మహేష్, ఆసిఫ్, నవీన్, యాదయ్య, ఆంజనేయులు, అంజి పాపయ్య, రమేష్, గోవర్ధన్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు

# నవ భారత నిర్మాత నవ యువతకు స్ఫూర్తి ప్రదాత

**హత్నూర 20ఆగష్టు (ప్రజాజ్యోతి)**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి గురువారం నాడు ఘనంగా నిర్వహించారు సందర్భంగా హత్నూర మండల్ దౌల్తాబాద్‌లో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, టి పి సి సి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం. ఏ. హకీమ్ మండల పార్టీ అధ్యక్షులు కర్ర కృష్ణంరాజు చైర్మన్ దుర్గారెడ్డి సర్పంచులు పోచ గౌడ్ వెంకటేష్ , శ్రీహరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొన్యాల వెంకటేష్ నరసింహారెడ్డి యాద గౌడ్ వీరేశం ఆసిఫ్ హుస్సేన్ సురేందర్ రెడ్డి రంజిత్ రెడ్డి నవీన్ కృష్ణ గౌడ్ ఆకుల కిష్టయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కన్నతండ్రినే కడ తీర్చిన కసాయి కొడుకు

**జహీరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గ పట్టణ పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో నివసిస్తున్న పిచ్చకుంట్ల శంకర్ (70) ఆయన కుమారుడైన తుకారం (34)ల వీరి మధ్య 500 రూపాయల గురించి గొడవతో ప్రారంభమై కొడుకు చేతిలో మరణించిన శంకర్. తలెత్తిన చిన్నపాటి గొడవ ఓ కన్న తండ్రి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 500 రూపాయల కోసమే కన్న తండ్రిని కుమారుడు దారుణంగా హత్య చేసిన సంఘటన జహీరాబాద్ అల్లిపూర్ గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. జహీరాబాద్ పట్టణ ఎస్ఐ లవ్ కుమార్ తెలపడం జరిగింది. డబ్బులు కోసమే తండ్రితో గొడవపడి మాట మాట పెరిగి క్షణికావేశంలో తండ్రి పై కత్తితో మెడపై దాడి చేశాడు. మెడ పై దాడి చేయడం వల్ల తీవ్రరక్త స్రావంతో కుప్పకూలి అక్కడికక్కడే తండ్రి శంకర్ ప్రాణాలు విడిచాడు. సమాచారం తెలిసిన వెంటనే పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ఘటనపై పూర్వపరాలు పరిశీలించి కేసు నమోదు చేస్తున్నట్టు పట్టణ ఎస్సై తెలిపారు.



# మహిళా సాధికారతకు నాబార్డ్ సెట్విన్ సంయుక్త శిక్షణ

## - జహీరాబాద్‌లో 'ఎల్ఈడీపీ' ప్రారంభోత్సవం

**జహీరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)**



మహిళల్లో స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన పెంపొందించడమే లక్ష్యంగా నాబార్డ్ (చీూదీూ=ఐ) ఆర్థిక సౌజన్యంతో, సెట్విన్ (ూజుుఔ×చీ) ఆధ్వర్యంలో స్థానిక సెట్విన్ శిక్షణా కేంద్రంలో లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ూజుణూ) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళలకు దుస్తుల తయారీ (జశ్రీశీ్‌ష్ట్రఱఅస్త్ర ూజూజుఖతీవశ్రీ), గృహాలంకరణ వస్త్రాల తయారీ (ఎశీఎవ ఖీబతీఅఱంష్ట్రఱఅస్త్ర) అంశాలపై నాణ్యమైన వృత్తి విద్యా శిక్షణను అందించనున్నారు. ఈ సందర్భంగా సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. "సెట్విన్ ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ అని, జహీరాబాద్ పరిసర ప్రాంత ప్రజల కోసం ఈ కేంద్రాన్ని అందుబాటులోకి



తీసుకు వచ్చామని" తెలిపారు. ఇక్కడి ప్రజలు నైపుణ్యాలు నేర్చుకుని జీవనోపాధి పొందా లనే ఉద్దేశంతో పీఎం-వికాస్ (ూవీ-ఎ×ఖూూ), ఎల్ఈడీపీ (ూజుణూ) వంటి ఎన్నో విశిష్ట కార్యక్రమాలను, మరిన్ని కోర్సులను భవిష్యత్తులో జహీరాబాద్‌కు తీసుకువస్తా మని పేర్కొన్నారు. స్థానికులు ఈ అవకాశా లన్నింటినీ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పిలుపునిచ్చారు. సెట్విన్ స్టేట్ ఇన్‌ఛార్జ్ అమీనా భాను మాట్లాడుతూ.. మహిళా సాధికారతే ప్రధాన ధ్యేయంగా ఈ శిక్షణను రూపొందించామని, దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పేర్కొన్నారు. నాబార్డ్ ప్రతినిధి కృష్ణతేజ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సువర్ణావకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, సరికొత్తవ్యాపార ఆలోచనలతో ముందుకెళ్లి కుటుంబాలకు ఆర్థికవెన్నెముకగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక సెట్విన్ ట్రైనింగ్ కోఆర్డి నేటర్ శాలిని పసారి మాట్లాడుతూ.. స్థానిక మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడానికి, స్వావలంబనతో జీవించడానికి ఇదొక గొప్ప అవకాశమని తెలిపారు. అలాగే జహీరాబాద్ సెట్విన్ కేంద్రంలో అత్యంత నామమాత్రపు ఫీజుతో కంప్యూటర్స్, టైలరింగ్, బ్యూటీషి యన్ మరియు ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ వంటి పలు రాష్ట్ర స్థాయి సర్టిఫికేట్ కోర్సులను కూడా అందిస్తున్నామని, ఆసక్తిగల మహిళలు, యువత ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ప్రతినిధులు, అధ్యాపక బృందం, స్థానిక ప్రముఖులు మరియు శిక్షణ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బీబీపేట్, మార్డి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన - ఎంఈఓ బి. సురేష్



**కల్హేర్:20.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల విద్యాధికారి బి. సురేష్ గురువారం కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్, గిరిజన తాండ, మార్డి గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, విద్యా సామర్థ్యాలు, బోధనా పద్ధతులు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన ఎంఈఓ విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సిబ్బందికి సూచించారు. పరిశుభ్రమైన నీటిని ఉపయోగించి, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ మధ్యాహ్న భోజనం వండాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈఓ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు తమ విధులను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బోధన కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఎంఈఓ బి. సురేష్, సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్ర వేసేలా పనిచేయాలని సూచించారు.

